# సీఎం అవినీతి బాగోతం బయటపడింది

- కేటీఆర్ షాకింగ్ కామెంట్స్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మరోసారి విరుచుకుపడ్డ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, పతినిధి-నవభూమి, మే 23:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు స్కాంగ్రెస్ బి కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారిందని వ్యాఖ్యలు చేశారు. ఈడీ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా ఇదే చెబుతున్నాయన్నారు. తెలంగాణ బ్యాగ్ మ్యాన్ రేవంత్ రెడ్డి పేరును ఈడీ తన చార్జ్‌షీట్‌లో నమోదు చేసిందని చెప్పుకొచ్చారు. తన పేరు ఈడీ చార్జిషీట్‌లో రావడంతో రేవంత్ రెడ్డి టెన్షన్ డైవర్షన్ డ్రామాలు మొదలుపెట్టారని ఆరోపించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రతిరోజూ కొత్త నాటకాలు చేస్తున్నారన్నారు. తన అవినీతిని చర్చించకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఈడీ చార్జిషీట్‌లో రేవంత్ రెడ్డి పేరు వచ్చిన తర్వాత అయినా కేంద్రం చర్యలు తీసుకుంటుందా లేదా.. అమృత్ స్కాం, ఆర్ఆర్ టాక్స్ స్కాం, సివిల్ సప్లై స్కాం వంటి వాటిలో ఇంతకు ముందు వదిలేసినట్లుగా వదిలేస్తుందా అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారిందన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు పెట్టడంతో.. సీఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని అన్నారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఈడీ నమోదు చేసిన చార్జిషీట్‌తో సీఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని తెలిపారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సీఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని విమర్శలు గుప్పించారు. దీవ్యమైన తెలంగాణను దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఈడీ కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి.. పొంగులేటి తరహాలో చీకట్లో బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుంటారా అని ప్రశ్నించారు. ఈడీ కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా? లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా అని అడిగారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పెట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైందన్నారు. పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సీఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అటెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని అన్నారు. సీఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయాయన్నారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పుకొచ్చారు. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టుకుంటోందంటూ వ్యాఖ్యలు చేశారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని.. చివరికి ధర్మం గెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలతో దిగ్భ్రాంతి చెందా..

పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టి వేయడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలతో తాను దిగ్భ్రాంతి చెందానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఇది సుప్రీంకోర్టును మాత్రమే కాదు.. భారత రాజ్యాంగాన్ని కూడా కించపరచడమేనని, రాజకీయ ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టు తీర్పులపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు. కంచ గచ్చిబౌలి అటవీ సమస్య అయినా లేదా పాలమూరు ప్రాజెక్ట్ కేసు అయినా ఇప్పుడు సమయం కావచ్చునని అన్నారు. తన పార్టీ కోర్టులకు లోబడాలా.. వద్దా అనేది రాహుల్ గాంధీ నిర్ణయించుకుంటారని అన్నారు. మీ నాయకులకు దేశ న్యాయ వ్యవస్థ పట్ల గౌరవం లేనప్పుడు రాజ్యాంగ కాపీతో “న్యాయ్ యాత్రలు” చేయలేరని కేటీఆర్ అన్నారు. “మహేష్ కుమార్ గౌడ్ గారు.. మీ నాయకుడు రాహుల్ గాంధీ న్యాయ యాత్రలు చేస్తుంటారు.. మీ కాంగ్రెస్ నాయకులు మాత్రం న్యాయాన్ని, కోర్టులను, తీర్పులనూ అపహాస్యం చేస్తుంటారు.. మీకు అనుకూలం కాకుంటే అది నిజం కాదు.. మీకు నచ్చకపోతే అది న్యాయం కాదు.. నేషనల్ హెరాల్డ్ కేసులో రేపు ఒకవేళ కోర్టులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు అనుకూలంగా తీర్పు ఇస్తే. తప్పు అని చెప్తారా.. కంచె గచ్చిబౌలి అయినా, పాలమూరు ప్రాజెక్ట్ అయినా.. మీ తప్పులు ఎత్తి చూపిస్తే కోర్టు తీర్పులను అపహాస్యం చేస్తారా” అని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కు ధైర్యముంటే.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపైన సీఐడీ విచారణ లేదా న్యాయ విచారణ కోరాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ రాయాలని.. విచారణ జరిగితే అవినీతి ఏ విధంగా జరిగిందన్నది బట్టబయలవుతుందని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై న్యాయస్థానం తీర్పు అనుకూలంగా వచ్చినట్లుగా, తాము నీతిమంతులైనట్లు చెప్పేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని గురువారం ఓ ప్రకటనలో విమర్శించారు. వాస్తవానికి నాగం జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై పూర్తి ఆధారాలతో కేసు వేశారని, అయితే ఆయన్ను బీఆర్ఎస్‌లో చేర్చుకుని కేసును నీరుగార్చారని చెప్పారు. బీఆర్ఎస్‌లో ఉన్న నేత... బీఆర్ఎస్ పార్టీ అధినేతపై ఎలా కొట్లాడతారని ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణ కమిషన్ ఇచ్చిన నోటీసులతో కల్వకుంట్ల కుటుంబంలో ఆందోళన మొదలైందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణకుమార్ అన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరై.. తన నిజాయతీని నిరూపించుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి దయాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు.



నవభూమి హైదరాబాద్
24 మే,2025 శనివారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలి
- శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోరడే




**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 23:** నాలాల విస్తరణ పనులను వేగవంతం చేసి వర్షాకాలంలోగా పూర్తి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోరడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్ష సమావేశంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, గచ్చిబౌలి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, భారతీ నగర్ కార్పొరేటర్ వి.సింధు ఆదర్శ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, యూసుఫ్ గూడ కార్పొరేటర్ బి.రాజ్ కుమార్, వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య పాల్గొన్నారు. శేరిలింగంపల్లి, చందానగర్, రామచంద్రాపురం-పటాన్ చెరు, యూసుఫ్ గూడ సర్కిళ్ల ఉప కమిషనర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, గేమ్స్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ భోరడే మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని, సమిష్టి కృషితో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగులో ఉన్న పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనును వెంటనే చేపట్టాలని చెప్పారు. నాలల విస్తరణ పనులను వేగవంతం చేసి వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోరడే తెలియచేసారు

# కూకట్‌పల్లిలో డాక్టర్‌కు కరోనా

**దుబాయ్ నుంచి హైదరాబాద్‌కి వచ్చిన ఓ వ్యక్తికి కోవిడ్ 19 వైరస్**



**కూకట్‌పల్లి-నవభూమిప్రతినిధి, మే 23:** యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కోవిడ్ 19 మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, తాజాగా తెలంగాణలో కోవిడ్ 19 కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కోవిడ్ 19 పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, చైనాలో పుట్టి ప్రపంచమంతటా విస్తరించిన కోవిడ్ 19 వైరస్ (కోవిడ్ 19) తెలంగాణలో మొదటి సారిగా 2020 మార్చి 2న తొలి కోవిడ్ 19 వైరస్ కేసు నమోదైంది. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కి వచ్చిన ఓ వ్యక్తికి కోవిడ్ 19 వైరస్ ఉందని వైద్యులు నిర్ధారించారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా కోవిడ్ 19 వైరస్ కేసులు లక్షల్లో నమోదుకావడం, రెండు సార్లు లాక్ డౌన్లతో మొత్తం జనజీవనం స్థంభం చిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఈ వైరస్ భారిన పడి ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా అగ్రరాజ్యం అమెరికా కోవిడ్ 19తో కకావికలమైంది. ఎటు చూసినా శవాల కుప్పలు కనిపించాయి. ఇలా ఉండగా, ఢిల్లీలో 23 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆసుపత్రులలో పడకలు, ఆక్సిజన్ సిద్ధంగా ఉంచాలని ఢిల్లీ ప్రభుత్వం సూచించింది. దేశ రాజధానిలోని ఆసుపత్రులలో పడకలు, ఆక్సిజన్, మందులు, వ్యాక్సిన్ల లభ్యతను నిర్ధారించుకోవాలని ఢిల్లీ సర్కారు కోవిడ్-19 వ్యాధిపై అప్రమత్తత ప్రకటించింది.

-మిగతా వివరాలు 2లో

## కూకట్‌పల్లిలో పల్మనాలజిస్ట్‌కు కోవిడ్ 19 పాజిటివ్



**కూకట్‌పల్లి, మే 23, (నవ భూమి ప్రతినిధి) :** కూకట్ పల్లిలోని వివేకానంద నగర్‌లో నివసించే ఒక పల్మనాలజిస్ట్‌కు కోవిడ్ 19 పాజిటివ్ కేసు నమోదైనదిగా ధృవీకరించ బడింది. ఈ విషయాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా గౌరి మాట్లాడుతూ.. కోవిడ్ పాజిటివ్‌గా తేలిన వ్యక్తి ఐదు రోజుల పాటు ఐసోలేషన్‌లో ఉన్నట్లు తెలిపారు. కాంటాక్ట్ ట్రేసింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వారి కుటుంబ సభ్యులు మరియు సన్నిహితుల్లో ఎలాంటి లక్షణాలు గుర్తించబడలేదన్నారు. ప్రస్తుతం ఆ వ్యక్తికి ఎలాంటి లక్షణాలు లేవని, పూర్తిగా కోలుకున్నారని అధికారులు పేర్కొన్నారు. అయితే, నిర్దిష్ట నియంత్రణ చర్యలను కొనసాగించాలన్న సూచనలు వారికి ఇవ్వబడ్డాయని తెలిపారు. కాగా వైద్య అధికారుల పర్యవేక్షణలో కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందన్నారు. జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వారు వెంటనే ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని సూచించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. ప్రజలు కోవిడ్ లక్షణాలు ఉన్నప్పుడు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలన్నారు

## ఘనంగా రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు







**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈవో యోబు జన్మదిన వేడుకలు ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని యోబును శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీనియర్ జర్నలిస్టు, ఉద్యమకారుడు విద్యా వెంకట్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రామారావు, సముద్రాల కిరణ్, రాకేష్, స్థానిక రాజకీయ నాయకుడు మేకల మైఖేల్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఈవో యోబు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

## ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలి

**గుండాల మే 23 నవభూమి:** బూటకపు ఎన్కౌంటర్ హత్యకు గురి అయిన నంబాల కేశవరావుకు విప్లవ జోహార్లంటూ, ఈ హత్యకాండను సుప్రీంకోర్టు న్యాయమూర్తి చే విచారణ జరపాలని, తక్షణమే కగార్ ఆపరేషన్ ని లిపివేయాలని, శాంతి చర్చలను ప్రారంభించి పిలవాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూమొక్రసీ సబ్ డివిజన్ కమిటీ సభ్యులు గుగ్లాత్ రాంచందర్ కోరారు.

## శంషిగూడలో హూడా ఆమోదించిన
# ప్లాట్లదారులపై ప్రైవేట్ వ్యక్తుల దౌర్జన్యం

- బాధ్యులపై చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీస్ శాఖలకు ఫిర్యాదు చేసిన సీనియర్ న్యాయవాది

**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** మేడ్చల్ జిల్లా శంషిగూడా గ్రామం, ఎల్లమ్మ బండ, కుకట్ పల్లి మండలంలో హూడా ఆమోదించిన లేఅవుట్ నం.101618/ఎం పి 2/హుడా/1992కి చెందిన సర్వే నెంబర్లు 57 మరియు 57/1లో నివాసముంటున్న వారిని ఇబ్బంది కలిగించేలా ప్రైవేటు వ్యక్తులు దౌర్జన్యం చేస్తున్నారని హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎమ్. గోవింద్ రెడ్డి మండల రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ లేఅవుట్ పై 2011నుండి హైకోర్టులో కొన్ని ఏళ్లుగా కేసులు విచారణలో ఉన్నాయన్నారు. సి.ఎస్. నెం. 7/1958 కి సంబంధించిన అప్లికేషన్ నంబర్లు 480/2012, 1043/2011, మరియు 358/2014 హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ భూములపై తుది పరిణామాలపై సుప్రీంకోర్టు కూడా ఎస్ఎల్ పి (సి) నం.24646, 24647/2018 లో ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. దీంతో ప్రభుత్వం ఈ భూములను ప్రభుత్వ భూములుగా ప్రకటించిన నేపథ్యంలో వాటిపై పట్టాలు మంజూరైనట్లు నిర్ధారణ అయిందన్నారు. న్యాయపరంగా యాజమాన్య హక్కులు నివాసితులకే ఉంటాయని స్పష్టం చేశారు.
ఐతే స్థానిక రెవెన్యూ యంత్రాంగం, పోలీసు శాఖలు వాస్తవ పరిణామాలను



ఎ ీ రి గ ీ ణ ల ో క ి తీసుకోకుండా...మూడో వ్యక్తులను ప్రోత్సహిస్తూ, నివాసితుల హక్కులకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తుండటంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యవహారాలు శాంతి భద్రతల సమస్యకు దారితీయడమే కాకుండా నివాసితుల నిజమైన హక్కులకు కూడా నష్టం కలిగించే చర్యగా భావించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వాధికారులు నిర్లక్ష్యం వీడి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, జగదిరిగుట్ట ఎస్ హెచ్ ఓ, జిహెచ్ఎంసి కమిషనర్ విభాగాలకు కూడా ఎప్పటినుండో ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని న్యాయవాది పేర్కొన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత గల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్లాట్‌దారుల హక్కులను నిరూపించే న్యాయపరమైన ఆధారాలు ఉన్నందున వారిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పికెట్ ఏర్పాటు చేసి శాంతి భద్రతలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖలు బాధ్యులపై విచారణ జరపాలని కోరారు.

# ఇక నుండి బీటెక్ ఐడిపి టాపర్లకు బంగారు పతకాలు

- విద్యార్థుల వినతిని స్వీకరించిన జేఎన్టీయూహెచ్
- స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం విజయంతో.. పలువురి అభినందనలు

**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ముందుండే స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరంకు మరో ఘన విజయం లభించింది. జవాహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ నిర్వహించే బీటెక్ ఇంటిగ్రేటెడ్ డ్యుయల్ ప్రోగ్రామ్ టాపర్లకు బంగారు పతకాలు ఇవ్వాలన్న డిమాండ్‌ను ఈ ఫోరం విశ్వవిద్యాలయ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ఇప్పటివరకు సాధారణ బీటెక్ విద్యార్థులకు మాత్రమే బంగారు పతకాలు అందించబడుతున్న నేపథ్యంలో, ఐడిపి కోర్సులో విద్యనభ్యసించే ప్రతిభావంతులకూ అదే రీతిలో గౌరవం దక్కాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం కోరింది. దీన్ని సానుకూలంగా పరిగణించిన జేఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు, ఇకపై బీటెక్ ఐడిపి టాపర్లకు కూడా బంగారు పతకాలు అందజేస్తామని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం విడుదల చేసిన ప్రకటనలో, ఇది విద్యార్థుల విజయానికి నిదర్శనమని, మేము పెట్టిన అభ్యర్థనను ఆమోదించి, బంగారు పతకాల ద్వారా ఐడిపి టాపర్ల ప్రతిభను గుర్తించి గౌరవిస్తున్న జేఎన్టీయూహెచ్ ఉన్నతాధి, కారులకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు. ఇది విద్యార్థుల సమిష్టి శక్తికి, ఐక్య పోరాటానికి వచ్చిన ఫలితమే అని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో విశ్వవిద్యాలయంలో చదువుతున్న ఐడిపి విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిచింది. పాత తరాల విద్యార్థులు కూడా ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ, ఇప్పటికైనా తమ కోర్సుకు గుర్తింపు దక్కిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల గొంతుకగా నిలబడి, హక్కుల కోసం నిరంతర పోరాటం సాగిస్తున్న స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరాన్ని పలువురు అభినందిస్తున్నారు

# వర్షాలకు తగిన చర్యలు తీసుకోవాలి: చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 23::** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షపాతం కారణంగా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రీమాన్సూన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ధాన్యం, పత్తి కొనుగోలు, పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర వ్యవసాయ కార్యకలాపాల పై సమీక్షించారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అల్పపీడనం కారాణంగా రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులను రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ కలెక్టర్లకు వివరించారు. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తదుపరి పదిహేను రోజులు జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.
ధాన్యం కొనుగోలు విషయంలో, కలెక్టర్లకు ఎస్.ఓ.పి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) ఖచ్చితంగా అనుసరించాలని, అనూహ్య వర్షాల వల్ల ధాన్యానికి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.
రాష్ట్రంలో సరిపడిన పరిమాణంలో డిఏపీ, కాంప్లెక్సులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సి.ఎస్ తెలియజేశారు. నకిలీ పత్తి విత్తనాల ముప్పును అరికట్టేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి, టాస్క్ ఫోర్స్ సమావేశాలు వెంటనే నిర్వహించాలని సి.ఎస్ ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, సరఫరా కు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులతో కలసి ప్రెస్ మీట్ నిర్వహించి భారీ



వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యల వివరాలను ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్లకు సూచించారు.
జిహెచ్ఎంసి పరిధిలో తెరచి ఉన్న నాలాలు, మాన్హోల్స్ మూసి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల కారణంగా నగరంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా నివారించేందుకు ఫైర్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద ముంపు ఏర్పాడితే కాపాడెందుకు ప్రత్యేక బృందాలను మోహరించారమని తెలిపారు. సివిల్ సప్లైస్ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపీ, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ఎండీ అశోక్ రెడ్డి, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ు

# కుసుమ కమల రత్నం 9వ వర్ధంతి సందర్భంగా నిమ్స్ హాస్పిటల్ వద్ద అన్న వితరణ కార్యక్రమం

## కేకేఆర్ఎం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డా కుసుమ భోగరాజు ఆధ్వర్యంలో అన్నదానం



**హైదరాబాద్ 23, మే (నవభూమి):** సేవారంగంలో ఏకధాటిగా 9 సంవత్సరాలు సేవలందించడం అంటే చిన్న విషయం కాదు. తల్లి పై వున్న ప్రేమను నిరుపేద ప్రజలకు చేయూతగా ఉండటానికి ఒక ఆశయంగా మలచుకొని ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్న డా కుసుమ భోగరాజు శుక్రవారం నిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. తన మాతృమూర్తి కీ. శే కుసుమ కమల రత్నం 9వ వర్ధంతి పురస్కరించుకొని నిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో సుమారు 300 మంది పేషంట్ అటెండర్స్ కు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసారు. తల్లి తదనంతరం ఆమె పేరుతో కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియగా నిర్వర్థిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నిమ్స్ హాస్పిటల్ వద్ద వారి సతీమణి, కేకే ఆర్ఎం ట్రస్టీ నాగమణి, కుమారుడు, ట్రస్ట్ కో ఆర్డినేటర్ కుసుమ నాని కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు.

# సీతారాం నగర్, బలరాం నగర్‌లలో రూ.38 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సీతారాం నగర్, బలరాం నగర్ లలో దాదాపు 38 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ శుక్రవారం ప్రారంభించారు గతం లో రోడ్డు పై పొంగి పొర్లు తున్న మురుగు నీటి నివారణకు, వాటర్ వర్క్స్ ద్వారా ఇదే స్థలంలో భూగర్భ డ్రైనేజీ వెయ్యడం జరిగిందన్నారు.మల్కాజిగిరి డివిజన్ సమగ్ర అభివృద్ధికి పూర్తి స్థాయిలో పాటు పడుతున్నట్లు కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాలనీవాసులు ప్రేమ్, రవి, బన్సోడే , సూరజ్ సింగ్,నందు యాదవ్, మురళి,బాబాన్ సింగ్, రాఘవేంద్ర, నవీన్, పవన్, ఎస్. పి రాజ్, వెంకటేష్, కుమార్, సతీష్ మరియు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

# లింగం చెరువ వద్ద మొక్కలు నాటేందుకు సిద్ధం



**కుత్బుల్లాపూర్ - మే 23:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉమెన్స్ ఫర్ టిస్ -అమృత్ మిత్ర 2.0. ఆన్ ఇనిషిటివ్ కాంపెయిన్ పోగా%శీ% లో మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా దూలపల్లి లోని లింగయ్య చెరువు దగ్గర మునిసిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో అమృత్ మిత్ర ప్లాంటేషన్ విసిటింగ్ జరిగింది. ఈ కార్యక్రమం లో డ్వాక్రా గూపు సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఆర్పి ఎస్,ఎస్ హెచ్ జి మెంబెర్స్ మొక్కలు నాటడం కొరకు అనువైన చోటు గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# జీ తెలుగు అప్సర అవార్డ్స్, 20 ఏళ్ల వేడుక

■ ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు




**కరీంనగర్, 23 మే (నవభూమి):** ప్రారంభించిన రోజునుంచీ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ తిరుగులేని ఛానల్గా ఎదిగింది జీ తెలుగు. మే 18, 2025కి విజయవంతంగా ఇరవై సంవత్సరాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ప్రతిష్ఠాత్మక జీ తెలుగు అప్సర అవార్డులను ప్రదానం చేసింది. వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ శనివారం, మే 24, 2025 సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది! అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. మంచు లక్ష్మీ తన డాన్స్తో అలరించగా, కోర్ట్ సినిమా ఫేమ్ శ్రీదేవి తన తల్లి గురించి పంచుకున్న విషయాలు అందరినీ కంటతడి పెట్టించాయి. రవి, సుధీర్ కలిసి డైరెక్టర్ సుకుమార్‌ను పలు సరదా ప్రశ్నలతో ఆటపట్టించారు.

వ్యాపారంలో విజయవంతంగా రాణిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ ప్రతిష్టాత్మక మహిళా మార్గదర్శి అవార్డు అందుకున్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తన తండ్రి %ూ×% చిత్రాన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సమంత 15 ఏళ్ల సినీ ప్రయాణాన్ని అద్భుతమైన ప్రదర్శన, కేక్ కట్టింగ్‌తో ఈ వేదికపై ఘనంగా జరుపుకున్నారు. 114 ఏళ్ల పద్మశ్రీ తిమ్మక్క ఎనభై సంవత్సరాల్లో 8000 చెట్లు నాటినందుకుగానూ ఈ వేదికపై సన్మానించారు. జీ తెలుగు తారలు చేసి నవదుర్గ ప్రదర్శన అద్భుతంగా ఆకట్టుకుంది. మోనికా రెబా, హెబా పటేల్, శ్రీదేవి, రోషన్ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు. హృదయాలను హత్తుకునే క్షణాలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. డాన్స్ ప్రదర్శనలు, అవార్డ్స్ అందుకున్న అనంతరం పలువురు ప్రముఖుల భావోద్వేగభరిత ప్రసంగాలు ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కూకట్‌పల్లిలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్డుల పంపిణీ

■ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు



**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక సభ్యత్వ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడింది. నియోజకవర్గ ఇన్‌చార్జి



ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్‌చార్జ్ శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సమావేశానికి టిటిడి బోర్డు సభ్యుడు మహేందర్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అందించిన సందేశాన్ని నేతలు కార్యకర్తలకు ఆయన వివరించారు. అనంతరం శంకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లాల ఇన్‌చార్జులు, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యుదాఘాతానికి ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మృతి

**మేడ్చల్ - మే 23:(నవభూమి ప్రతినిధి)** విద్యుత్ ఘాతానికి గురై ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మృతి చెందిన ఘటన చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అత్వెల్లిలో జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతు చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. స్థానికుల కథనం ప్రకారం...మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లికి చెందిన దుందిగళ్ల లింగం(53) ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో అత్వెల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం పక్కన ఉన్న ప్రైవేట్ స్థలం వద్దకు వెళ్లాడు. వెంఛర్‌గా అభివృద్ధి చేస్తున్న ఆ స్థలంలో ఉన్న తాత్కాలిక నివాసాలకు కరెంట్ రాకపోవడంతో సంబంధీకులు ఫోన్ చేశారు. లింగం మీటర్ వద్ద పరిశీలించిన అనంతరం త్రీఫేజ్ కరెంట్‌కు ఒక ఫేజ్ కరెంట్ రావడం లేదని గుర్తించాడు. ఆ స్థలం ప్రహరీకి ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద త్రీఫేజ్ కోసం కనెక్షన్ ఇవ్వాలని పైకి ఎక్కాడు. కనెక్షన్ ఇస్తుండగా కాలుకు విద్యుత్ తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. అక్కడికక్కడే మృతి చెందాడు.

విషయాన్ని తెలుసుకున్న లింగం భార్య భాగ్యమ్మ, బంధువులు ఘటనా



స్థలానికి చేరుకొని, కన్నీరుమున్నీరయ్యారు. లింగం విద్యుదాఘాతానికి గురి కాగానే మరమ్మతు కోసం పిలిచిన వారు ఘటనా స్థలం నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై మన్మథరావు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనపై ప్రాథమికంగా సమాచారాన్ని సేకరించారు. బాధితులు మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేసిన ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు కేటీఆర్,గంగుల, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 23:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు శివసాగర్-తనూజలను ఆశీర్వదించారు.సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ - సత్యవతి దంపతుల కుమారుడు శివసాగర్ పెళ్లి తనూజతో నాగోల్ బండ్లగూడలోని పీఎంఆర్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఉదయం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు కేటీఆర్, కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు భిక్షమయ్య గౌడ్, కిశోర్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు.అలాగే, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,మున్నూరుకాపు సంఘం ప్రముఖులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,ఆవుల రామారావు,బీసీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ ఆంజనేయ గౌడ్,కోతి కిశోర్ గౌడ్,ఉపేంద్రాచారి, బీఆర్ఎస్ నాయకులు వై.సతీష్ రెడ్డి ,ధర్మేందర్ రెడ్డి, రాజారాం యాదవ్,నరేష్ ప్రజాపతి తదితరులు నూతన వధూవరులు శివసాగర్-తనూజలను ఆశీర్వదించారు.

# జిహెచ్ఎంసి అధికారి వంశీ కృష్ణపై తీవ్ర ఆరోపణలు

### వీధి దీపాల విషయంలో జీహెచ్ఎంసీ అధికారుల అలసత్వం



**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి)** కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత కొన్నాళ్లుగా మూసాపేట్ మున్సిపాలిటీ పరిధిలో వీధి దీపాలు సరిగా పని చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి దీపాలు వాటి మరమ్మత్తులు లేకపోవడం వల్ల వీధులు అంధకారంలో మునిగిపోయాయని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఈ అంశంపై స్పందించలేదని, ఫోన్ చేసి పలుమార్లు వివరాలు అడిగినా స్పందన రాలేదని వెల్లడించారు. ఇప్పటివరకు నేను చూసిన ఉప కమిషనర్లలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిని ఎక్కడా చూడలేదన్నారు. వంశీ కృష్ణ అనే అధికారి ప్రజల నుండి వస్తున్న ఫోన్ కాల్స్ ను కూడా తీసుకోవడం లేదన్నారు. ఈ స్థాయిలో ప్రజాసేవకు అనర్హులైన వారు పదవుల్లో కొనసాగడం దురదృష్టకరమన్నారు. జీతం తీసుకుంటూ ప్రజలకు సేవ చేయని వారు తప్పుకోవడం మంచిదన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని యడల, మేము మీపై ఉన్నతాధికారులకు లేదా సంబంధిత మంత్రుల వద్ద ఫిర్యాదు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో

# 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్, హెడ్-టు-హెడ్ ఛాలెంజ్ ఫైనల్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 23:** హెడ్-టు-హెడ్ విజేతలుగా ఖండాంతర ఫైనలిస్టులుగ మిస్ వేల్స్, మిస్ టర్కీ, మిస్ ట్రినిడాడ్ టొబాగో, మిస్ జాంబియా తెలంగాణ పై జడ్జెస్ ప్రశ్నలు రాష్ట్ర అభివృద్ధి మహిళల భద్రతా చర్యల పై కాంటెస్టెంట్స్ హర్షం 72వ మిస్ వరల్డ్ పోటీలో భాగంగా హెడ్-టు-హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. యూరప్, ఆఫ్రికా, ఆసియా ఓషియానియా, అమెరికా కరేబియన్ నుండి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది పోటీదారులు ఈ పోటీలో తమ వాక్చాతుర్యంతో సామాజిక కోణం పై వారి అభిప్రాయాలని సామాజిక కార్యక్రమాలని తమదైనా శైలిలో జడ్జెస్ ముందు ప్రెసెంట్ చేశారు. మిస్ వరల్డ్ పోటీలో కీలకమైన విభాగం హెడ్-టు-హెడ్ ఛాలెంజ్. ఇది పోటీదారులకు కీలకమైన సామాజిక సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ప్రపంచ స్థాయి వేదికను అందిస్తుంది. ఇప్పటికే ప్రతి ఖండం నుండి హెడ్ టూ హెడ్ రౌండ్ కి ఐదుగురు ఎంపిక కాగా ఈ పోటీలో అందులో నుండి ఒరేతి కంటినంట్ నుండి ఇద్దరినీ ఎంపిక చేసి తుది రౌండ్‌కు వారిలో ప్రతి ఖండం నుండి ఒక విజేతను కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు.

**అమెరికా కరేబియన్: తెలంగాణలో మహిళా సాధికారత భద్రత**

బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ %ు% టొబాగో నుండి వచ్చిన పోటీదారులకు "హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత, తెలంగాణలో మహిళల భద్రత మరియు సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు?" అనే ప్రశ్న అడగగ మిస్ గయానా మాట్లాడుతూ, "మహిళలు ఎక్కడికైనా వెళ్ళగలరు, భద్రత అనేది హక్కు" అని పేర్కొంటూ, తెలంగాణ మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి అనువైన ప్రదేశమని తెలంగాణ లో మహిళలు స్వేచ్ఛ భద్రతను ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేత గ నిలిచిన మిస్ ట్రినిడాడ్ %ు% టొబాగో మాట్లాడుతూ, "ప్రగతి, సాధికారత ఒకటే అని. భారతదేశం, ముఖ్యంగా హైదరాబాద్, ఈ ఏ దిశగా చేయడుతున్న చర్యలు అభినందనీయం అన్నారు. సగం జనాభాను వెనుకబడి ఉంటే విజయం సాధించలేమని మహిళలును ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు" అని ఆమె అన్నారు. ఆఫ్రికా కాంటినెంట్: ఎదుగుదలకు మార్గాలుగా సవాళ్లు సోషల్ మీడియా పాత్ర దక్షిణాఫ్రికా, నమీబియా, సోమాలియా, ఉగాండా, జాంబియా నుండి వచ్చిన ప్రతినిధులు "సవాళ్లు మీ ఎదుగుదలకు అవకాశాలుగా ఎలా మారాయి?" అనే ప్రశ్నకు స్పందించారు. మిస్ నమీబియా తన ఆందోళన డిప్రెషన్‌తో వ్యక్తిగత పోరాటాన్ని పంచుకున్నారు. తనను తాను తెలుసుకోని మన లోని బలాన్ని గుర్తించి ముందుకు సాగాలన్నారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ విజేత గ నిలిచిన మిస్ జాంబియా, క్లినికల్ మెడిసిన్ పూర్తి చేసి స్కాలర్‌షిప్‌ను హైలైట్ చేస్తూ, స్ఫూర్తిదాయక వాక్యాంం చేశారు. తుది రౌండ్‌లో, ఆఫ్రికన్ ఫైనలిస్టులు "సోషల్ మీడియా జీవితంలోని అనేక అంశాలను, ముఖ్యంగా యువతలో ప్రభావితం చేస్తుంది. మీరు ఎలా ప్రామాణికంగా ఉంటారు?" అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. మిస్ జాంబియా మాట్లాడుతూ, "ప్రపంచం మారవచ్చు, కానీ మీరు మారాల్సిన అవసరం లేదు. మీరు ఎవరైతే, అలా ఉండండి, మరియు ప్రపంచం దాన్ని స్వీకరించనివ్వండి. ప్రామాణికత బలం %-% సమాజం పరిణామం చెందవచ్చు, కానీ మన నిజమైన స్వీయత కోల్పోకూడదు" అని అన్నారు.

యూరప్: విద్య ద్వారా యువతను శక్తివంతం చేయడం. స్పెయిన్, వేల్స్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్ నుండి వచ్చిన ప్రతినిధులకు "మీ దేశంలో యువ జీవితాలను మెరుగుపరచడానికి మీరు ఒక మార్పును అమలు చేయగలిగితే, అది ఏమిటి మరియు ఎందుకు?" అనే జడ్జెస్ అడిగిన ప్రశ్న కు సమాధానంగా మిస్ ఐర్లాండ్ గృహ హింసకు వ్యతిరేకంగా బలమైన రక్షణలకు మద్దతు ఇచ్చారు. ఫైనల్స్‌కు చేరుకున్న మిస్ వేల్స్, ఆరోగ్య సంరక్షణ, విద్యను నొక్కి చెప్పారు. ఆమె తన కుటుంబంలో విశ్వవిద్యాలయానికి వెళ్లిన మొదటి వ్యక్తిగా తన ప్రయాణాన్ని మరియు ఉగాండా, భారతదేశంలో వైద్య సేవలు, ముఖ్యంగా యాసిడ్ దాడి బాధితుల కథలు, తన లక్ష్యానికి ఎలా స్ఫూర్తినిచ్చాయో పంచుకున్నారు. "విద్య అందరికీ భిన్నంగా కనిపిస్తుంది, అది అత్యంత శక్తివంతమైన సాధనం," అని ఆమె అన్నారు.ఆసియా %ు% ఓషియానియా: సాంస్కృతిక గుర్తింపు మరియు 'బ్యూటీ విత్ ఎ పర్పస్' శ్రీలంక, థాయిలాండ్, టర్కీ, లెబనాన్, జపాన్ నుండి వచ్చిన ప్రతినిధులు "'బ్యూటీ విత్ ఎ పర్పస్' ప్రాజెక్ట్‌తో పనిచేయడం మీ దృక్పథాన్ని ఎలా మార్చింది?" అనే దానిపై ప్రతిస్పందించారు.తన తల్లిని క్యాన్సర్‌తో కోల్పోయిన ఆంకాలజిస్ట్ మిస్ టర్కీ, తన దేశంలో మామోగ్రామ్ అవగాహనకు మద్దతు ఇస్తున్నారు. ఆమె శక్తివంతమైన వాదన ఆమెకు ఆసియా ఓషియానియా టైటిల్‌ను సంపాదించిపెట్టింది. కాంటినెంట్ తుది రౌండ్‌లో, పోటీదారులు "పెరుగుతున్న ప్రపంచీకరణ చెందిన ప్రపంచంలో, వైవిధ్యాన్ని స్వీకరిస్తూ సాంస్కృతిక గుర్తింపును ఎలా కాపాడుకుంటారు?" అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. మిస్ టర్కీ స్పందిస్తూ, "నేటి ప్రపంచంలో , సాంస్కృతిక వారసత్వం అత్యంత ముఖ్యమైనదిగా . కాన్సులేట్లు, రాయబార కార్యాలయాలు నిర్వహించే అంతర్జాతీయ ఈవెంట్ ద్వారా సంగీతం, కళలు, వంటకాలు, సంప్రదాయాల ద్వారా మనం సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటమే కాకుండా, ఐక్యతను పెంపొందించుకోగల మన్నారు. సాంస్కృతిక తేడాలు అడ్డంకులు కావు, వంతెనలు" అని ఆమె అభిప్రాయ పడ్డారు. ఖండాంతర విజేతలకు తుది ప్రశ్న: వాతావరణ మార్పు.. కాంటినెంట్ ఫైనలిస్టు ను "వాతావరణ మార్పుపై మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగారు.మిస్ ట్రినిడాడ్ టొబాగో మాట్లాడుతూ, "నేను ప్రకృతితో నిండిన భూమి నుండి వచ్చాను. మీరు దేనినైనా ప్రేమించినప్పుడు, దాన్ని కాపాడుకుంటారు. మేము పర్యావరణంతో తిరిగి అనుసంధానం కావడానికి హైకింగ్ చెట్ల నాటే కార్యక్రమాన్ని చేపట్టాము. చిన్న అడుగులు స్థిరమైన భవిష్యత్తును నిర్మిస్తాయి" అని ఆమె అన్నారు. తెలంగాణను ప్రపంచానికి ఎలా ప్రోత్సహిస్తారు..చివరి నలుగురు ఖండాంతర విజేతలు టర్కీ, వేల్స్, జాంబియా, ట్రినిడాడ్ టొబాగో "భారతదేశంలోని అతి చిన్న రాష్ట్రమైన తెలంగాణను సంస్కృతి, వారసత్వం, మరియు ఆవిష్కరణల పరంగా ప్రపంచానికి ఎలా ప్రోత్సహిస్తారు?" అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

మిస్ టర్కీ తెలంగాణను సాంకేతిక వైద్య ఆవిష్కరణల కేంద్రంగా హైలైట్ చేశారు. "ఇది ప్రగతిశీల, శక్తివంతమైన రాష్ట్రం, మహిళల హక్కులు, భద్రత, మరియు విద్యకు ప్రాధాన్యత ఇస్తుంది. తెలంగాణ ప్రపంచానికి సాధికారత, ఆవిష్కరణ, మరియు లింగ సమానత్వం యొక్క శక్తివంతమైన సందేశాన్ని పంపుతుంది" అని అన్నారు.

మిస్ వేల్స్ వ్యాఖ్యానిస్తూ, "తెలంగాణ గొప్ప సంస్కృతిని ప్రత్యక్షంగా అనుభవించడానికి నా దేశాన్ని ఆహ్వానిస్తాను" అని అన్నారు.

మిస్ జాంబియా మాట్లాడుతూ, "తెలంగాణ ప్రజలు కలలు, సంస్కృతి నిండిన వారు . నాకు వారి ప్రామాణికతను ప్రతిబింబించే అనేక బహుమతులు లభించాయి. మిస్ వరల్డ్ 'బ్యూటీ విత్ ఎ పర్పస్' స్లోగన్ కాగా తెలంగాణ ఆ స్ఫూర్తిని పూర్తి స్థాయిలో కలిగి ఉంది" అని అన్నారు. మిస్ ట్రినిడాడ్ టొబాగో మాట్లాడుతూ, "నా దేశం లార్డ్ అఫ్ సన్ దేశంగా ప్రసిద్ధి చెందింది తెలంగాణ కుడ్స్ సన్ అఫ్ లార్డ్ అని ఇక్కడ ప్రజలు దయ, సంస్కృతి తో నిండి ఉన్నారని" అన్నారు. జూలియన్ మోర్లే, మిస్ వరల్డ్ 2024 క్రిస్టియానా, అరుణా పారామా, మిస్టర్ వరల్డ్ ఆసియా వియత్నాం పాల్గొన్నారు. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో హెడ్-టు-హెడ్ ఛాలెంజ్, అందం, ఉద్దేశ్యం, మేధస్సు, సామాజిక దృక్పథం ఎలా కలిసికట్టుగా మార్పు కోసం ప్రపంచ స్థాయి గొంతును సృష్టించగలవో శక్తివంతంగా ప్రదర్శించింది.



# సీపీఐ మేడ్చల్ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

**సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ.సాయిలు గౌడ్**




**ఉప్పల్-నవభూమి:** ఈసీఐఎల్ కుషాయిగూడ బస్ డిపో ఎదురుగా ఉన్న బంజారా ఫంక్షన్ హాల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 4వ మహాసభలను నిర్వహించనున్నట్లు సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ. సాయిలు గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ. సాయిలు గౌడ్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి,బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. పాలకవర్గాలు అధికారం కోసం తాపత్రయం పడి, ఎన్నికల వ్యవస్థను ధన దాహంతో నింపుతున్నారే తప్ప ప్రజా ఆమోదయోగ్యమైన విధానాలను అవలంభించడం లేదన్నారు.25వ తేదీ ఉదయం 11గంటలకు ఈసీఐఎల్ చౌరస్తా నుండి బంజారా ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన,ప్రతినిధుల సభ నిర్వహించనున్నట్లు,ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,సీపీఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ లు హాజరుకానున్నట్లు,ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండి సీపీఐ శ్రేణులు పాల్గొంటున్నారు.

ఈకార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శులు జీ.దామోదర్ రెడ్డి,ఉమా మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు,శంకర్ పాల్గొన్నారు

# మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరిదశ డిజైన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్-నవభూమి:** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని బండబావి ప్రాంతం సందర్శించి మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరిదశ డిజైన్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి పరిశీలించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసినటువంటి డిజైన్ ప్రణాళిక రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ డిజైన్ ను పరిశీలించి,త్వరలోనే ఈ యొక్క పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది.అనంతరం డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి కృషి చేస్తున్న మరియు సహకరిస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్ కి, ఎమ్మెల్యేకి,జోనల్ కమిషనర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలోనే ప్రణాళిక ప్రకారం పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ నాయక్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్,యుబిడీ డైరెక్టర్ అన్నపూర్ణ,ఏఈ లింగారావు,వర్క్ ఇన్స్పెక్టర్ చారి,శ్రీనివాస్,డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులు,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి,వంజరి ప్రవీణ్ కరిపే,బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,ఉల్లెం బాలరాజు,సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి,వేణు గౌడ్,వాసు చారి,మధు ముదిరాజ్,దండెం నరేందర్, నరసింహ గౌడ్,సంజయ్ నాయక్,శ్యామ్ సుందర్ పాత్రో పాల్గొన్నారు.

## సమాజంలో అసమానతులపైన అందర్నీ కలుపుకొని పోరాడిన

# మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

- దేశంలో సామాజిక హక్కుల కోసం పోరాడిన తొలి తరం శిఖరం
- అనేక సంఘాలు ఏర్పాటుచేసి డిప్రెసెడ్ క్లాసెస్ ప్రజలను ఐక్యం చేసిన నాయకుడు
- కులాల అంతరాలు తొలగించడానికి ఆది హిందూ ఉద్యమం తీసుకొచ్చిన నాయకుడు
- పంచములము కాదు పాలకులమన్నారు
- భాగ్యరెడ్డి సేవలను కొనియాడిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ గంటా చక్రపాణి
- భాగ్యరెడ్డి వర్మ నిర్వహించిన పాత్ర నేటి తరానికి ఆదర్శం కావాలి
- భాగ్యరెడ్డి వర్మ స్మారక అవార్డు గ్రహీత
- ప్రముఖ రచయిత చరిత్రకారుడు సంగిశెట్టి శ్రీనివాస్
- కులమతాలకు అతీతంగా పనిచేసిన నాయకుడు భాగ్యరెడ్డి వర్మ
- హిందూ సోషల్ సర్వీస్ అధ్యక్షులు డాక్టర్ రాహుల్ అమూల్ శాస్త్రి
- ప్రభుత్వం తరఫున మంత్రులు అధికారులు ఎవరూ హాజరు కాకపోవడం పట్ల అసహనం



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 23:** నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో 120 సంవత్సరాల క్రితమే కుల నిర్మూలన జరగాలని అసమానతుల పైన తిరుగుబాటు చేసిన ధ్రువతార మాదరి భాగ్యరెడ్డి వర్మ అని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ గంటా చక్రపాణి కొనియాడారు . మాదిరి భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి సందర్భంగా రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . భారతదేశ స్వతంత్రం ముందే హైదరాబాద్ దక్కన్ పీఠభూమి నిజాం స్టేట్ లో అణగారిన వర్గాల హక్కుల కోసం అనేక రకాలుగా పోరాటం చేసిన నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు . నిజాం రాష్ట్రం తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మద్రాస్ , కర్ణాటక, ముంబై, కలకత్తా, లక్నో ఇతర ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో అణగారిన వర్గాల హక్కుల కోసం వారిని చైతన్యం చేయడం కోసం కృషి చేసిన నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని చెప్పారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ముందే నిజాం రాష్ట్రంలో అణగారిన వర్గాలు , డిప్రెసెడ్ క్లాసెస్ వారికి ముందుగానే హక్కులు కల్పించిన నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని చెప్పారు . దేశంలో మొట్టమొదటిసారి బాలికల కోసమే 26 పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పంచములము కాదు మేము మూలవాసులం ఆది హిందువులను అంటూ అన్నగారు అందరిని ఆది హిందువుగా గుర్తించాలని పోరాటం చేసిన నాయకుడు భాగ్యరెడ్డి వర్మ. స్థానిక స్థానికంగా బస్తీల వారి సమస్యలు పరిష్కరించడం కోసం, పంచ కమిటీలు, జగన్ మిత్రమండలి, స్వస్తిక్ దళ్ ను ఏర్పాటు చేసి సేవలందించిన నాయకుడు అని చెప్పారు. మహాత్మా గాంధీ తో పాటు అంబేద్కర్ తో అంతే సాంహిత్యాన్ని కొనసాగించిన నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని చెప్పారు . 1917 లోనే హైదరాబాద్ సంస్థానంలో దళితులకు గిరిజనులకు యువతి యువకులకు నిజాం ప్రభుత్వంలో ఉద్యోగాలు, కాంట్రాక్టు కల్పించి న నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని చెప్పారు. అదే మోడల్ ని అంబేద్కర్ గారికి చెప్పి రౌండ్ టేబుల్ సమావేశంలో భారతదేశంలోని అంటరాని జాతులందరికీ హక్కులు కల్పించడానికి కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లండన్ లోని రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరు కావడానికి లండన్ లో నివాసం ఉండడానికి నిజాం ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన ఘనుడు భాగ్యరెడ్డివర్మని చెప్పారు. స్వతంత్రం తర్వాత మాదిరి భాగ్యరెడ్డి వర్మ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకపోకపోవడంతో సమస్యలు యధా స్థానానికి వచ్చాయని గంటా చక్రపాణి ఆందోళన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆది హిందూ భవనిర్మించిన తొలి నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని చెప్పారు. గత పది సంవత్సరాలుగా భాగ్యరెడ్డి వర్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా బాలికల పాఠశాలకు భాగ్యరెడ్డి వర్మ పేరు పెట్టాలని , ట్యాంక్ బండ్ పైన ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . మహనీయుల పోరాట స్ఫూర్తిని తీసుకుని నేటి తరానికి వారి వారి చరిత్రను తెలియజేయడం కోసమే తాను రచనలు చేశానని భాగ్యరెడ్డి వర్మ మెమోరియల్ స్మారక అవార్డ్ గ్రహీత ప్రముఖ చరిత్రకారుడు రచయిత సంగిశెట్టి శ్రీనివాస్ చెప్పారు. భాగ్యరెడ్డివర్మ చేసిన పోరాటం ఎంతో గొప్పదని ప్రతి వ్యక్తికి ఆయన పోరాటపటిమ అందరికీ చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. తనకు అవార్డు ఇచ్చి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు . నిజాం పరిపాలనలో ఒక్క మాట మాట్లాడలేని స్థితిలో భాగ్యరెడ్డి వర్మ ధైర్యం చేసి రాష్ట్రంలో ఉర్దూ మీడియం నడుస్తున్న కాలంలో కేవలం బాలికల కోసం తెలుగు మీడియం ప్రవేశపెట్టిన ఘనత చరిత్ర మాద రి భాగ్యరెడ్డి వర్మ కు దక్కుతుందని ఆది హిందూ సోషలి లీగ్ సర్వీసెస్ అధ్యక్షులు డాక్టర్ రాహుల్ అమూల్ శాస్త్రి చెప్పారు. తమ కుటుంబానికి భాగ్యరెడ్డి వర్మ కుటుంబానికి మూడు తరాల అనుబంధం ఉందని చెప్పారు . భాగ్యరెడ్డి వర్మ ఆశ యా సాధనలో అందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు .

### భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి సందర్భంగా మంత్రులు హాజరు కాకపోవడం పట్ల అసహనం

దళిత ఉద్యమ శిఖరం భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి నుండి మొదలుకొని రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులు హాజరు కాకపోవటం పట్ల నిర్వాహకులు ప్రజలు అభిమానులు అసహనం వ్యక్తం చేశారు . ఆహ్వాన పత్రంలో 16 మంది నాయకులు ఉన్న భాగ్యరెడ్డి వర్మ పై గౌరవం లేకపోవడం చిన్న చూపు కారణంగానే హాజరు కాలేదని విమర్శించారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఘంటా చక్రపాణి, భాగ్యరెడ్డి వర్మ అవార్డు గ్రహీత సంగిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ జీవీ వెన్నెల గద్దర్ , రాష్ట్ర ప్రభుత్వ ఎస్ సి సంక్షేమ శాఖ అధికారుల బృందంతో పాటు ఆది హిందూ సోషల్డింగ్స్ సర్వీసెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగిశెట్టి శ్రీనివాస్ రాసిన భాగ్యరెడ్డి వర్మ పుస్తకాన్ని ఆవిష్కరించారు.





# ఫతేనగర్‌లో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్

## అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆగ్రహం




**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని భరత్‌నగర్ కాలనీవాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్‌ఐజీ-72 వద్ద నెల రోజుల క్రితం కూలిపోయిన మ్యాన్‌హోల్ ఇప్పటికీ అదే స్థితిలో ఉండటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మ్యాన్‌హోల్ కూలిపోవడంతో అధికారులు గోతిని తవ్వి, చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ, ఆ తరువాత నుంచి ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదన్నారు. దాంతో ఈ ప్రాంతం గుండా రాత్రి వేళ వెళ్తున్న వాహనదారులు, పాదచారులు ప్రమాదాల్లోకి జారిపోతున్నారు. ఇప్పటికే కొంతమంది ప్రజలు అదుపుతప్పి గోతిలో పడిపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఎస్‌ఐజీ కాలనీవాసులు చెబుతున్నారు. స్థానిక జలమండలి అధికారులకు, ప్రజాప్రతినిధులకు పదేపదే సమాచారం ఇచ్చినా స్పందనలేదని వారు వాపోతున్నారు. ఇలా కొనసాగితే రోడ్డుపై వెళ్లడం కూడా భయంగా మారుతుందన్నారు. పిల్లలూ, వృద్ధులూ ఈ దారిలో నడవలేని పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే మ్యాన్‌హోల్ మరమ్మతులు చేసి మూసివేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లక ముందే చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరిస్తున్నారు

# మైనర్ బాలికపై పెంపుడు తండ్రి అత్యాచారం

## నిందితుడి అరెస్ట్ -రిమాండ్

**మేడ్చల్ మే- 23:(నవభూమి ప్రతినిధి)** 13సంవత్సరాల మైనర్ బాలిక పై పెంపుడు తండ్రి అత్యాచారానికి పాల్పడిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ కు చెందిన తలారి శ్రీకాంత్ (28)ను8సంవత్సరాల క్రితం బాధితురాలు తల్లి రెండవ వివాహం చేసుకుంది. వారు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.బాధితురాలికి ఏడు, నాలుగు సంవత్సరాలు గల ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు.కాగా పెంపుడు తండ్రి శ్రీకాంత్ మైనర్ బాలికపై కన్నేసి లైంగికంగా అనుభవించాలని నిర్ణయించుకున్నాడని పోలీసులు తెలిపారు. అప్పటినుండి బాలిక ప్రైవేటు భాగాలను తాకుతూ క్రూరమైన ఆనందాన్ని పొందేవాడని తెలిపారు.అదును కోసం ఎదురుచూస్తున్న అతనికి జనవరి 2025లో సదరు బాలిక ఆరోగ్య సమస్యల కారణంగా పాఠశాలకు వెళ్లలేదు.దీంతో పని నుండి ఇంటికి తిరిగివచ్చి భార్యను పనికి పంపి,ఇద్దరు తన పిల్లలను స్కూల్ పంపి అరుపులు ఎవరికి వినపడకుండా నోటిని మూసి బలవంతంగా ఆమెపై లైంగిక అత్యాచారం చేశాడని పోలీసులు తెలిపారు.ఈ విషయాన్ని ఎవరికి చెప్పవద్దని చెబితే చంపేస్తానని బెదిరించాడని,దీంతో బాలిక ఎవరికి చెప్పలేదని పోలీసులు తెలిపారు. అప్పటినుండి అదును చూసి బాలికపై అనేకసార్లు అత్యాచారం చేశాడని తెలియజేశారు.మే 21వ తేదీన బాలిక కడుపు నొప్పిగా ఉందని చెప్పడంతో తల్లి,అత్త మేడ్చల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ బాలిక గర్భవతిని నిర్ధారణ అయ్యింది.దీంతో అనుమానం వచ్చి వారు శ్రీకాంత్ ను నిలదీయడంతో ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని మళ్లీ బెదిరించాడన్నారు.ఈ మేరకు బాలిక గురువారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుతో చేయడంతో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జ్యూడిషియల్ కస్టడీ కోసం కోర్టులో హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.

# జిల్లా విద్యాభివృద్ధిలో కలెక్టర్ కృషి అనిర్వచనీయం

**కొత్తగూడెం మే 23 నవభూమి జిల్లా బ్యూరో:** భద్రాద్రి జిల్లా విద్యారంగంలో తనదైన శైలిలో వినూత్న పథకాలను పరిచయం చేస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కృషి అనిర్వచనీయం అని కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్ అన్నారు.

# జహీరాబాద్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మకు ఉన్న అనుబంధం విడదీయలేనిది
- మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటాం.. ఇందిరమ్మ గుర్తొచ్చిన ప్రతీసారి మెదక్ గుర్తొస్తుంది
- తన చివరి శ్వాస వరకు మెదక్ ఎంపీగా కొనసాగిన నాయకురాలు ఇందిరమ్మ
- గత ప్రభుత్వ హయాంలో నిమ్జ్ అభివృద్ధి కుంటుపడింది









**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 23:** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాం, భూసేకరణను వేగవంతం చేశాం త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు మొదలుపెడతారని చెప్పడానికి సంతోషిస్తున్నా నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఈ వేదికగా ప్రకటిస్తున్నా ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి ఇండ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత జగ్గారెడ్డికి అప్పగిస్తున్నాం ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశిస్తున్నా జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తాం ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. అభివృద్ధిలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతాం. నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని నా దృష్టికి తీసుకొచ్చారు నారాయణఖేడ్ కు సురేష్ షెట్కర్, సంజీవరెడ్డి రెండు కళ్లలాంటివారు నారాయణఖేడ్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తాం ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది ౧ైతు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం రైతు భరోసాను రూ.12 వేలకు పెంచాం.. భూమిలేని పేదలకూ భరోసా అందిస్తున్నాం పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులను అందించి వారిని ప్రోత్సహిస్తున్నాం ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టాలనే కార్యాచరణతో ముందుకెళ్తున్నాం ఆడబిడ్డలకు మాట ఇస్తున్నా ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం ఇంటికో ఉద్యోగంఅని చెప్పిన ఆయన తన ఇంట్లో మాత్రమే ఉద్యోగాలు ఇచ్చుకుని నిరుద్యోగ యువతను మోసం చేశారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకుంటాం రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తాం ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకెళ్తాం ప్రతిపక్ష నాయకుడికి నేను విజ్ఞప్తి చేస్తున్నా.. శాసనసభకు రండి%ౌ% ప్రజా సమస్యలపై చర్చించండి%ౌ %మేం ఏదైనా తప్పులు చేస్తే సూచనలు ఇవ్వండి.. సరిదిద్దుకుంటాం అధికారంలో ఉంటేనే అసెంబ్లీకి వస్తామని మీరు అనుకుంటే.. ప్రజలు గుణపాఠం చెబుతారు ప్రజాప్రతినిధులుగా నిత్యం ప్రజలకు అండగా ఉండాలి గెలిచినా, ఓడినా నేను ఎప్పుడూ ప్రజల్లోనే ఉన్నా ముఖ్యమంత్రి అయ్యాక కూడా నేను ఏనాడు అహంభావం ప్రదర్శించలేదు చిన్నా పెద్ద తేడా లేకుండా అందరినీ కలుస్తున్నా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం ఇచ్చే వరకు నేను నిద్రపోయేది లేదు

# రాజీవ్ కల్యాణ మండపం అభివృద్ధికి భారీగా నిధులు

- శ్మశాన వాటికలకు మహర్దశ
- గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధికి రూ.87 లక్షల నిధులు
- శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు
- నిధుల మంజూరు పత్రాలను అందచేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్-నవభూమి:** ఉప్పల్ గాంధీనగర్ లోని రాజీవ్ కల్యాణ మండపంబ్యాలెన్స్ పనులను చేపట్టేందుకు రూ.85 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో పాటు ఉప్పల్ డివిజన్‌లోని శ్మశానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెప్పిస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి,మరమ్మతు పనులకు రూ.87 లక్షలు, శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి,మరమ్మతు పనులకు రూ.90 లక్షల నిధుల మంజూరు అయ్యాయి.శుక్రవారం శాంతి నగర్,ఇందిర నగర్,గాంధీ నగర్ కాలనీ వాసులకు మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ నిధులతో వెయిటింగ్ హాల్,ప్రహారీగోడ నిర్మాణాలు, ఇతర మైనర్ మరమ్మతులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, ఏసురి యాదగిరి,లింగంపల్లి రామకృష్ణ,తిక్కా ప్రకాష్,బోనగిరి దాస్,మండల తిరుపతి,అలుగుల అనిల్,జనగాం రామకృష్ణ,గుండె అశోక్, గుండె సాయిలు,ఒక్కసు బాలనర్సింహా,మడ్డురి కుమార్,తోకటి నర్సింహా, గంజాయి మహేష్,బాకారం మల్లుకార్జున్,ఒక్కసు నరేందర్,గుండె పూనెందర్, మండల నాగరాజు, కుందనపెల్లి రాజు,ఏసురి సురేష్,డప్పు లక్ష్మణ్, డప్పు నందు,కొక్కొండ యాదగిరి,ఎడ్ల అగ్రిపరాజు,అల్వాల భాస్కర్, జనగాం రామకృష్ణ,కొక్కొండ నర్సింగరావు,తుప్రాన్ చెంద్ర మౌళి,ఎడ్ల చెందర్,వినోద్, ఎలాముల్లా బాబు,అనిత,నాని చిన్ని,రేణుక,అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెచ్ఏఎల్ కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవీ విరమణ



**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** హెచ్.ఏ.ఎల్ లో పని చేస్తున్న కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ సందర్భంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్.ఏ.ల్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి టూల్ రూమ్ డిపార్ట్మెంట్ కార్మికులు శాలువాతో సత్కరించి పూలమాలతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ భారత దేశానికి సేవాలందిస్తున్న త్రివిధ దళలలకు ఎయిర్ క్రాఫ్ట్స్ అందిస్తున్న హెచ్.ఏ.ఎల్ పరిశ్రమల లో కార్మికుడు పనిచేసినందుకు దేశానికి సేవ చేసే అవకాశం దొరికినందుకు గర్వపడుతున్నానని తెలిపారు. హెచ్.ఏ.ల్‌లో పని చేస్తున్న కార్మికుడు సింగూరి ప్రసాద్ బాబు పదవి విరమణ కార్యక్రమం 43 సంవత్సరాలు హెచ్.ఏ.ల్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేశారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఏ.ల్ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ రాజా ప్రశాంత్, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, క్రాంతికుమార్, నవీన్, ముజీబ్, సత్యనారాయణ, చలం, సుదర్శన్, శ్రీకాంత్, శివ, రవిసుందర్, రాజ్ కుమార్ గౌడ్, లక్ష్మణ్ రాజు, సతీష్, విద్యాసాగర్, బాలచందర్ పాల్గొన్నారు

# గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం



**కూకట్‌పల్లి, మే 23, (నవభూమి ప్రతినిధి) :** గ్రామ పాలన అధికారి పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలోని మహిళా డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ పరీక్షకు జిల్లాలోని అర్హత సాధించిన 52 మంది విఆర్వోలు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఉదయం 9:30 నుంచి 10:00 గంటల లోపు రావాలని కోరారు. అనంతరం వచ్చే ఎంట్రీకి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలున్నా అభ్యర్థులు టోల్ ఫ్రీ నంబర్ 7337209900 ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు

# పర్యావరణ పరిరక్షణ కై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**కుత్బుల్లాపూర్ - మే 23:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో దుండిగల్ వార్డు నందు ఉన్న పెద్ద చెరువు వద్ద అమృత్ మిత్ర వాటర్ బాడి 2. ఉమెన్ ట్రీస్ కార్యక్రమంను మున్సిపల్ కమిషనర్ ఎన్వెంకటేశ్వర్నాయ క్ర్పారంభించారు, ఈ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా గ్రూపు మహిళ పొదుపు సభ్యులందరూ వాటర్ బాడీలను సందర్శించి వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి, అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాన్లో భాగంగా జుట్ బ్యాగులను వాడాలని అందరికీ తెలియ చెప్పాలి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి మహిళ 10 మొక్కలు నాటాలని వివరించినారు, అదేవిధంగా మహిళా గ్రూపు సభ్యులతో ర్యాలీని చేసినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మంజుల, మహిళ రిసోర్స్ పర్సన్స్, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు




# డాక్టర్ కాలనీ నందనం పార్క్‌లో బోర్డు వేయించడంతో కమీషనర్ కు కృతజ్ఞతలు





**కుత్బుల్లాపూర్ - మే 23:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ నాలుగో డివిజన్ ప్రజలతో కలిసి డాక్టర్స్ కాలనీ నందు నందనవనం పార్కులో బోర్వెల్ లేకపోవడం వల్ల పార్క్ లో మొక్కలకి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పార్క్ బోర్డు ఇతర మరమ్మతులు చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం కాకుండా మెమొరడం 11బి04-2025 ఇవ్వడంతో స్పందించిన కమిషనర్ తక్షణమే పార్కులో పనులు పూర్తి చేయాలని ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించగా ఏప్రిల్ 17 బోర్వెల్ వేయడమే కాకుండా మే నెల మొదటి వారంలో నందనవనం కాలనీ పార్క్ బోర్డు ఏర్పాటు చేయడం ఈరోజు బోర్వెల్ మోటార్ బిగించడం కాకుండా పార్క్ కావలసిన బోర్ ద్వారా నీరు రావడంపై కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా మున్సిపల్ అధికారులకి ధన్యవాదాలు తెలిపారు.ఆకుల సతీష్, స్వాతి, లింగస్వామి, ఈశ్వర్ రెడ్డి, కృష్ణ మూర్తి, శ్రీన ,రావు పాల్గొన్నారు

# మైనర్ బాలికపై కిడ్నాప్, అత్యాచారం కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితుని అరెస్టు-రిమాండు

**కుత్బుల్లాపూర్ - మే 23:(నవభూమి ప్రతినిధి)** బాలనగర్ పి.యస్ పరిధి వినాయక నగర్ లోనివాసముంటున్న మైనర్ బాలిక 5 వ తరగతి చదువుకుంటుంది.. పొరుగున నివాసముంటున్న క్యాటరింగ్ పనిచేస్తున్న లక్కి ఆలియాస్ రాబిన్ సన్(25) ఆ బాలిక తో పరిచయం పెంచుకొని 2023 సంవత్సరం లో మాయమాటలు చెప్పి ఇంట్లో డబ్బులు తీసుకురా మనం బయటకు వెల్దాం ప్రేమ పేరుతో నమ్మించాడు.. అతని మాటలు నమ్మిన బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో స్కూల్ బ్యాగ్ లో బట్టలు సర్దుకొని ఇంట్లో ఉన్న 30 వేల రూపాయలు తీసుకొని రావడంతో రాబిన్ సన్ ఆ బాలికను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి వైజాక్ తీసికెళ్లి అత్యాచారం చేసి రెండు రోజుల తర్వాత నగరానికి తీసుకు వచ్చి వదిలిన రాబి సన్ పారిపోయాడు.. భాదిత బాలిక తండ్రి పిర్యాదుతో కిడ్నాప్, అత్యాచారం కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాబిన్ ఆచూకికై దర్యాప్తు ప్రారంబించారు.. గత రెండు సంవత్సరాలుగా రాబిన్ సన్ తప్పించుకు తిరుగుతున్నాడు.. హాస్పటల్ లో ఉన్న అమ్మమ్మ ను చూడడానికి వచ్చిన రాబిన్ ను పోలీసులు అరెస్ట్ చేసారు.. అతని పై పొంసుకో కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్ కు తరలించారు.




# భారతీయ జనతా మజ్దూర్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నాగార్జున






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 23:** ను జాతీయ అధ్యక్షులు ఆర్ నబి చటర్జీ ఎంపిక చేసి ప్రమాణ స్వీకారం చేయించారు శుక్రవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు ఆర్ నబి చటర్జి మాట్లాడుతూ భారతీయ జనతా మజ్దూర్ సెల్ ను రాష్ట్రంలో బలోపేతం చేయడం జరుగుతుందని చెప్పారు వీరు కార్మిక సమస్యల పైన భారతీయ జనతా పార్టీతో అనుసంధానం చేయడం కార్మిక విభాగంగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు కంపెనీ రిజిస్ట్రేషన్లు ఎస్టాబ్లిష్మెంట్లు నమోదు కాంట్రాక్టు లేబర్ లైసెన్సులు లైసెన్సులు అగ్ని ప్రమాద బాధితుల కార్మిక సంక్షేమం కోసం అవగాహన కల్పించడం వీరి ప్రధాన ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు డాక్టర్ నాగార్జున రాష్ట్ర అధ్యక్షుడిగా కార్మికుల శ్రేయస్ కోసం అంకితభావంతో పనిచేస్తారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన నాగర్జున ఎన్ ఐ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నాగర్జున మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఫ్యాక్టరీల కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు కార్మికుల శిక్షణ నైపుణ్యం అభివృద్ధి కార్మికుల కార్డుల పంపిణీ కేంద్ర ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో జాతీయ కార్మిక సంఘం నేతలు దీపక్ శర్మ ప్రశాంత్ కుమార్ బత్తుల స్వామి బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మహారాష్ట్ర మహిళా అధ్యక్షులు సవిత అనిల్ పాండే తదితరులు పాల్గొని ప్రసంగించారు నూతనంగా ఎంపికైన నాగర్జున పలువురు అభినందించి సత్కరించారు ఈ సందర్భంగా గవర్నర్ ఇంటికి వెళ్లి కార్మిక నేతలతో చర్చించారు

# నేడు కరెంటు సరఫరాకు అంతరాయం

**మేడ్చల్ - మే 23:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి ఫీడర్, దూలపల్లి ఫీడర్ కింద శనివారం రోజున ఉదయం, మధ్యాహ్నం కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని గుండ్ల పోచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ కె విజయకుమార్ తెలిపారు. చెట్ల నరికివేత కార్యక్రమంలో భాగంగా గుండ్ల పోచంపల్లి 11 కెవి ఫీడర్ కింద ఉదయం 9 నుండి 11 గంటల వరకు, దూలపల్లి11 కెవి కింద మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ విజయకుమార్ తెలిపారు. దీనివల్ల దూలపల్లి ఫీడర్ కింద డి ఆర్ఎస్ స్కూల్ ప్రాంతం , గుండ్ల పోచంపల్లి ఫీడర్ కింద దూలపల్లి రోడ్డు, గుండ్ల పోచంపల్లి గ్రామం, ఇంటిగ్రిటీ హోమ్స్ కు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని , ఇందుకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ విజయకుమార్ కోరారు



## పేదల ఆరోగ్య పెన్నిధి- సీఎం సహాయనిధి





**కుత్బుల్లాపూర్ - మే 23:(నవభూమి ప్రతినిధి)** చింతల్ లోని ఎమ్మెల్యే గారి కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ కూన మహాలక్ష్మీ నగర్ ప్రాంతానికి చెందిన జోడు సురేఖ (41), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శ్రీ సాయి నగర్ చెందిన ఎం. శాంత (47) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు జోడు సురేఖ, ఎం.శాంతలకు 2.70 లక్షల రూపాయలను మంజూరు చేయించగా ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు కార్పొరేటర్లు జగన్, రవి కిరణ్‌లు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదప్రజల సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం పనిచేసే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైనవైద్యంకోసంఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్- మే 23:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని డాలర్ మెడోస్ నందు గల శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహ శర్మ, రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం

### మందుముల పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్-నవభూమి:** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెరబోయిన సోమేష్ రూ,12.5,గాడే సందీప్ రూ60 వినోద్ రూ,2.22 సత్యనారాయణ రూ,60 చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈకార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ , హెచ్ఆర్ మోహన్,నెమలి కొండ సునీల్, నర్సింగరావు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

## సుక్క కిరణ్ కుమార్‌కి దళిత రత్న అవార్డు

### అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్-నవభూమి:** దళిత హక్కులు,ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా ఎన్నో యేండ్ల నుండి దళితుల అభ్యున్నతి కోసం పరితపిస్తూ మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకాలు అన్నదానాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో పరితపించే ఉప్పల్ డివిజన్ కి చెందిన సుక్క కిరణ్ కుమార్ కి దళిత రత్న అవార్డునీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఆయన అభినందనలు తెలిపారు. ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హెచ్ బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,ప్రవీణ్ సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్- మే 23:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు

## రాజీవ్ యువ వికాస్ పథకం అర్హులకు మాత్రమే దక్కాలి

### బిఆర్ఎస్ నేతల విజ్ఞప్తి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి:** రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జి.హెచ్.ఎం.సి ప్రాజెక్ట్ అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీతా రాము యాదవ్, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు , మేకల రాము యాదవ్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకన్న, భాగ్యానంద్ , జనార్దన్, కాటం రాజు, బాబు రావు, నవీన్,కోటేశ్వరరావు ,సురేష్, కృష్ణ గౌడ్, బాలకృష్ణ, ఉమేష్, నర్సింగ్,అరుణ్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమం






**కుత్బుల్లాపూర్ - మే 23:(నవభూమి ప్రతినిధి)** శుక్రవారం రోజున కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉమెన్స్ ఫర్ (టిస్ -అమృత్ మిత్ర 2.0. ఆన్ ఇనిషిటివ్ కాంపెయిన్ (పో(గా%శీ% లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా దూలపల్లి లోని లింగయ్య చెరువు దగ్గర మునిసిపల్ కమీషనర్ గారి ఆధ్వర్యంలో అమృత్ మిత్ర ప్లాంటేషన్ విసిటింగ్ జరిగింది. ఈ కార్యక్రమం లో డ్వాక్రా (గూపు సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మెంబెర్స్ మొక్కలు నాటడం కొరకు అనువైన చోటు గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు నెలాఖరులోపు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**కొత్తగూడెం మే 23 నవభూమి ప్రతినిధి:** అదనపు కలెక్టర్ వేణుగోపాల్ శుక్రవారం అశ్వాపురం మండలం ఆనందపురం ధాన్యం కొనుగోలు కేంద్రాని తనిఖీ చేశారు. ధాన్యాన్ని పరిశీలించి తేమశాతం 17% లోపు ఉండి ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలను పాటిస్తూ నిబంధన మేరకే ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం అకాల వర్షాలకి తడవకుండా టార్పాలిన్ తో కప్పి ఉందాలని నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని,సకాలంలో ఎంట్రీ పూర్తి చేయాలనీ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాల దృశ్య దాన్యం కొనుగోలును ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.